aglasem.com

FOR KARNATAKA CLASS 11 PREPARATION

Karnataka 1st PUC Model Question Paper 2027 for Telugu (Paper 2)

EXAM	YEAR	TYPE	SUBJECT
Karnataka Class 11	2027	Sample Paper	Telugu

Government of Karnataka

DEPARTMENT OF SCHOOL EDUCATION (PRE-UNIVERSITY)

1PUC Model Question Paper-2 2026-27

SUBJECT : **TELUGU (05)** **TOTAL NO. OF QUESTIONS : 51**

TIME : 3 Hours 00 Minutes **Maximum Marks:80**

*సూచన: **ఏ విభాగములోని 1 నుండి 10 ప్రశ్నలకు మొదట వ్రాసిన జవాబును మాత్రమే పరిగణనలోకి తీసుకొనబడును.**

ఎ - విభాగము

I.(A)ఈ క్రింది ప్రశ్నలలో సరియైన జవాబును ఎన్నుకొని రాయండి. **10x1=10**

1.నన్నయ కాలము

ఎ)13 వ శతాబ్దం బి)11వ శతాబ్దం

సి)15వ శతాబ్దం డి)16వ శతాబ్దం

2.పోతన గారి బిరుదు

ఎ)సహజ పండితుడు బి)ఆదికవి

సి)నవయుగచక్రవర్తి డి)ప్రజాకవి

3.సుగ్రీవుని మంత్రి

ఎ) లక్ష్మణుడు బి) వాలి

సి)శ్రీరాముడు డి) హనుమంతుడు

4.కుంతి తన బిడ్డను ఏ నదిలో వదిలింది?

ఎ)కృష్ణానది బి) యమునా నది

సి)గంగానది డి)కావేరి నది

5.వ్యాసమహర్షి తల్లి

ఎ)సీత బి)సావిత్రి

సి)సత్యవతి డి)అనసూయ

6.సూర్యుడు భూమిని ఇలా చూసుకుంటున్నాడు.

ఎ)కన్న బిడ్డ బి)పెంచిన బిడ్డ

సి)అనాధ బిడ్డ డి)సవతి బిడ్డ

7.స్వామివివేకానందుని అసలు పేరు

ఎ)పరమేశ్వర బి)ఏకేశ్వర

సి)నందులాల్ డి)విరేశ్వర

8.నిగమశర్మ అక్క తండ్రి

ఎ)సీతాపతి బి)సభాపతి

సి)బాహుబలి డి)శంబునాథ

9.సత్యవంతుడు మరణిస్తాడని ఎవరు చెప్పారు ?

ఎ)సావిత్రి బి)నారదుడు

సి)యముడు డి)అశ్వపతి

10.త్యాగయ్య జన్మదినమేది?

ఎ)04-05-1767 బి)05-07-1760

సి)07-01-1777 డి)05-04-1700

B)ఈ క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. **5x1=5**

(సింహం, పట్టమేలె రాజు, అహంకారం, బిజ్జళ మహారజు, అకాశగంగ, ప్రజలు**)**

11. కన్యకపై దౌర్జన్యం చూపినవారు _____

12. గోదావరి_____లో హస్తాలు కలిపింది.

13.'కంఠీరవము' అనగా_____

14. మూర్ఖుల మొదటి లక్షణం_____

15. కళ్యాణ కటకానికి రాజు _____

II ఈ గద్యాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానములు రాయండి. **5x1=5**

పుణ్యకర్మ లెక్కువగా చేసినవారు స్వర్గాది లోకములకు వెళ్ళి, పుణ్యఫలములైన సుఖభోగము లనుభవింతురు. పుణ్యము నశించగానే వారు తిరిగి భూలోకమున జన్మింతురు. అట్లే పాపములొనర్చిన వారు నరకమున కేగి దుఃఖముల ననుభవింతురు .కాబట్టి మానవుడు సత్కర్మలొనర్చి ఉత్తమస్థితి నొందుటకు ప్రయత్నించవలెను. ప్రారబ్ధ కర్మను మనము మార్చుకొనవలేము. కాని భవిషత్తు మన చేతిలో నున్నదనుట నిశ్చయము. కాని మానవుడు సత్కర్మలొనర్చి ఉత్తమగతి నొందుటకు తప్పక యత్నించ వలెను.

ప్రశ్నలు

16.పుణ్యము చేసినవారు ఏ లోకమునకు వెళ్ళెదరు ?

17.పుణ్యము నశించగానే తిరిగి వారు ఏ లోకమునకు వత్తురు ?

18.పాపములొనర్చిన ఎచటికేగ్దుదు ?

19.దేనిని మనము మార్చుకొనలేము ?

20.మానవుడు ఎందుకొరకు ప్రయత్నించ వలెను ?

III. ఈ క్రింది వానిలో <u>రెండింటిని</u> విడదీసి సంధి పేరు,సూత్రము రాయండి. **2x2=4**

21.మిమ్మారాధించి

22.మొఱాలించి

23.అప్పరాశరుడు

24.నిట్టూర్పు

IV. ఈ క్రింది వానిలో <u>రెండింటికి</u> సొంతవాక్యాలు రాయండి. **2x2=4**

25.ఈడు జోడు

26.కొంగు బంగారం

27.ఆణిముత్యం

28.నడుము బిగించు

బి - విభాగము

V.ఈ క్రింది వానిలో మూడింటికి సందర్భసహిత వాఖ్యలు రాయండి. **3x3=9**

29.'పరవు నిలుపను పౌరుషము మీకేల కలగదోకో '

30.వినయంబున విన్నవించె విస్పుట ఫణితిన్

31.వినడె చూడడె తలపడె వేగరాడె

32.వంతు నీ పాలంబడియె

33.వ్యక్తికి శీలం ప్రధానం

VI.ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించండి. **1x3=3**

34.జనకుని భంగి.....నంచును జాటి చెప్పుమా !

35.ప్రాంశుడు.....చరిత్రుడయ్యెడున్.

VII. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి. **1x3=3**

36. లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె పాణంబులున్
రావుల్ దప్పెను,మూర్ఛవచ్చె దనువున్ డస్సెన్,శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుగ మన్నింపందగున్ దీను
రావేయీశ్వర! కావవేవరద ! సంరక్షింపు భద్రాత్మకా!

37. అది రమణీయ పుష్పవన – మావనమం దొక మేడ- మేడపై
నది యొక మాఱుమూల గది- ఆ గదితల్పులు తీసి మెల్లగా
పదునయిదేండ్ల యీడుగల బాలిక - పొలిక రాచపిల్ల – జం
కొదవెడి కాళ్ళతోడ దిగుచున్నది క్రిందకు మెట్లమీదుగన్!

VIII.ఈ క్రింది వానిలో అలంకారాన్ని గుర్తించండి. **1x3=3**

38.హరి హరి సిరి యురమున గల

సి - విభాగము

IX.ఈ క్రింది వానిలో నాల్గింటికి సమధానములను వ్రాయండి. **4x4=16**

39.ఏకలవ్యుడు ఏ రీతిగా అస్త్ర విద్యలన్ని నేర్చుకున్నాడు ?

40.హంపీక్షేత్రాన్ని గూర్చి వివరించండి.

41.బసవేశ్వరుని బాల్యజీవితం ఎట్లుండెను ?

42.స్వామివివేకానందుడు సన్యాసం స్వీకరించిన విధం గురించి రాయండి.

43.వ్యవసాయరంగంలో సౌరశక్తి ఎలా ఉపయోగపడుతుంది?

44.సావిత్రి గొప్పదనాన్ని తెలియజేయండి.

X.గణవిభజన చేసి, యతిని గుర్తించి ఇది ఏ పద్య పాదమో తెల్పుము : **1x4=4**

45.ఏనిక వంటి సానువు గణేశుని నున్నని బొజ్జమీదుగా

XI.ఈ క్రింది వానిలో ఒకదానిని గూర్చి రాయండి. **1x4=4**

46.సెలవు మంజూరు కోసమై కళాశాల అధ్యక్షులకు లేఖ రాయండి.

47.వ్యక్తిగత సిబ్బందికై పోలీసు శాఖకు లేఖ రాయండి.

డి - విభాగము

XII. ఈ క్రింది వానిలో ఒకదానినిగూర్చి రాయండి. **1x5=5**

48. కెంపేగౌడ పూర్వుల గురించి రాయండి.

49. బెంగుళూరు నగర గొప్పదనాన్ని గురించి రాయండి.

XIII. ఈ క్రింది వానిలో ఒకదానినిగూర్చి రాయండి. **1x5=5**

50.నిరుద్యోగ సమస్య.

51.ఆధునిక విజ్ఞానశాస్త్ర ప్రయోజనములు.

=>>> ముగింపు<<=